మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :297 ఎడిటర్: గొడిశాల సోమయ్య శుక్రవారం 28-03-2025 పేజీలు :8 వెల : 3 రూ



## అసెంబ్లీలో హై ఓల్టేజ్

హైదరాబాద్, మార్చి 27: తెలంగాణ అసెంబ్లీలో వాడి వేడిగా చర్చ జరుగుతోంది. మునుపెన్నడూ లేని స్థాయిలో అధికార, ప్రతిపక్ష నాయకుల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఇటు నుంచి సీఎం రేవంత్ రెడ్డి.. అటు నుంచి కేటీఆర్ ఒకరొకరు కౌంటర్లు ఇస్తూ సభను మరింత రక్తి కట్టించారు. తొలుత మాట్లాడిన కేటీఆర్.. ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం తీవ్రంగా స్పందించారు. కేటీఆర్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కక్ష సాధింపులకు పాల్పడితే కేటీఆర్ కుటుంబం అంతా జైల్లోనే ఉండేదన్నారు. కక్ష సాధింపు చర్యలు చేపట్టాల్సిన అవసరం తమకు లేదని.. దేవుడు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని చెప్పారు. కక్ష సాధింపుల ఆలోచన ప్రభుత్వానికి లేదు. కక్ష సాధింపులకు పాల్పడితే మీరంతా చంచల్‌గూడ జైల్లోనే.. చర్లపల్లి జైల్లోనే ఉండేవారు. సలహాలు ఇస్తారనుకుంటే.. ఇష్టానుసారంగా ఆరోపణలు చేస్తున్నారు. అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేస్తే రూ. 500 ఫైన్ వేస్తారు. కానీ, ఎంపీగా ఉన్న తనను చర్లపల్లి జైలుకు పంపారు. జైల్లో నిద్రలేని రాత్రుళ్లు గడిపాను. డిటెన్షన్ సెల్లో 16 రోజులు నన్ను నిర్బంధించారు. రాత్రిపూట లైట్లు ఆపమని అడిగినా.. జైలు సిబ్బంది ఆపేవారు కాదు. ఎందుకని అడిగితే.. పై నుంచి ఆదేశాలు ఉన్నాయనేవారు. రాజకీయ కక్షసాధింపులు చేసింది మీరు. నా బిడ్డ పెళ్లికి కూడా మధ్యంతర బెయిల్‌పై వచ్చి వెళ్లా. కక్ష సాధింపు మీదా నాదా పైనుంచి దేవుడు అన్నీ చూస్తాడని వేచి చూశా. నేను ప్రమాణస్వీకారం చేసిన రోజే.. వాళ్లు ఆస్పత్రి పాలయ్యారు. నేను కక్ష సాధింపులకు పాల్పడితే మీ కుటుంబం అంతా జైలుపాలే. ఇప్పటివరకు మేం అక్రమ కేసులు పెట్టలేదు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం తొలిసారి రుణమాఫీకి ఐదేళ్లు తీసుకున్నారు. రెండోసారి రుణమాఫీ చేస్తామని అధికారంలోకి వచ్చి.. అసలు పూర్తే చేయలేదు. ఎన్నికల కోడ్ అడ్డుపెట్టుకుని రైతుబంధు కూడా వేయలేదు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.16,900 కోట్లతో రుణమాఫీ చేశారు. మేం అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే.. రూ.20,615 కోట్ల రుణమాఫీ చేశాం. బీఆర్ఎస్ ఎగవేసిన రైతుబంధు రూ.7,625కోట్లు మేం చెల్లించాం. వరి వేస్తే ఉరే అని పేద రైతులను బెదిరించారు. కానీ వారి ఫామ్‌హౌస్‌లో మాత్రం వరి పండించి అమ్ముకున్నారు. మేం వరి వేసిన వారికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇచ్చాం.

## భారత దేశం ఏమైనా ధర్మ శాలనా ...?



ఈ దేశం ధర్మశాల కాదని, ఎవరు పడితే వాడు రావడానికి.. ఎప్పుడు పడితే అప్పుడు పోవడానికి ఇకపై వీలులేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. మన దేశానికి ఎవరు వస్తారు.. ఎంతకాలం ఉంటారు, ఎందుకు వస్తారు అనేది తెలుసుకోవడం ముఖ్యం అని అమిత్ షా అన్నారు. లోక్‌సభలో ఇమ్మిగ్రేషన్, విదేశీయుల బిల్లు 2025ను వాయిస్ ఓటు ద్వారా ఆమోదించారు. ఇమ్మిగ్రేషన్ విదేశీ బిల్లుపై లోక్‌సభలో ప్రసంగించిన అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ బిల్లు తర్వాత ప్రతి విదేశీ పౌరుడికి సమాచారం అందుతుందన్నారు. భద్రతకు ముప్పు కలిగించే వారిని కఠినమైన నిఘా పర్యవేక్షణలో ఉంచుతామన్నారు. ముఖ్యంష్ల రోహింగ్యా-బంగ్లాదేశీయులు అశాంతి సృష్టించడానికి వస్తే, వారిపై కఠినంగా వ్యవహరిస్తామని అమిత్ షా స్పష్టం చేశారు. మనదేశానికి వచ్చే వారి వద్ద చెల్లుబాటు అయ్యే పత్రాలు లేకపోతే, వారిపై చర్యలు తప్పవని కేంద్ర హోంమంత్రి హెచ్చరించారు.కేంద్ర హోం మంత్రి అమిత్ షా గురువారం (మార్చి 27, 2025) లోక్‌సభలో ఇమ్మిగ్రేషన్, విదేశీయుల బిల్లు 2025పై స్పందించారు. భారతదేశంలోకి ప్రవేశించడానికి చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్ట్, చెల్లుబాటు అయ్యే వీసా తప్పనిసరి ఆయన స్పష్టం చేశారు. “దేశంలోని అనేక సమస్యలు ఈ బిల్లుతో ముడిపడి ఉన్నాయి. దీని ద్వారా భారతదేశానికి వచ్చే విదేశీ పౌరులందరి ఖాతాలను నిఘాలో ఉంచే పని జరుగుతుందని, దీని ద్వారా దేశ అభివృద్ధి కూడా జరుగుతుందని ఈ సభకు హామీ ఇస్తున్నాను” అని అన్నారు. “దేశ భద్రతకు, దేశ ఆర్థిక వ్యవస్థ, తయారీ, వాణిజ్యాన్ని బలోపేతం చేయడానికి, దేశ విద్యావ్యవస్థను మరోసారి ప్రపంచంలో ఆమోదించడానికి, మన విశ్వవిద్యాలయాలను ప్రపంచవ్యాప్తంగా మార్చడానికి, 2047లో ఈ దేశాన్ని ప్రపంచంలోనే అత్యుత్తమంగా మార్చడానికి ఇది చాలా ముఖ్యమైన బిల్లు” అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు.

## మంత్రి సీతక్క భావోద్వేగం..



మహబూబాబాద్ : మంత్రి సీతక్క భావోద్వేగానికి గురయ్యారు. తన భర్త, ఆదివాసీ లిబరేషన్ టైగర్ వ్యవస్థాపకుడు కుంజా రాము 20వ వర్ధంతి సభ ఇవాళ(గురువారం) జరిగింది. ఈ సభలో సీతక్క భావోద్వేగానికి గురయ్యారు. అరుణోదయ విమలక్కను హత్తుక్కుని మంత్రి సీతక్క కంటతడి పెట్టుకున్నారు. కొత్తగూడ మండలం మోకాలపల్లి గ్రామంలో ఈ సంఘటన జరిగింది. సీతక్క కంటతడి పెట్టడంతో మంత్రి కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు ఓదార్చారు. అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మూలమని అన్నారు. అమరవీరుల త్యాగాలను గుర్తుంచుకోవాలని మంత్రి సీతక్క తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ..



ఢిల్లీ: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి గురువారం నాడు లేఖ రాశారు. భవిష్యత్ తరాల అవసరాల కోసం భూముల వేలాన్ని ఆపేయాలని లేఖలో కోరారు. ప్రభుత్వ ఆర్థిక సమస్యల పరిష్కారానికి భూములను వేలం వేయొద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. పర్యావరణానికి ఉపయోగపడే భూములను ప్రభుత్వ నిర్వహణ , అప్పుల కోసమో వేలం వేయొద్దని సూచించారు. పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని.. అందుకోసం ఈ 400 ఎకరాల స్థలం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. బంజారాహిల్స్ అంటే హిల్స్ లేకుండా పోయాయని, జూబ్లీహిల్స్ అంటే కొండలు లేకుండా పోయాయని చెప్పారు. గుట్టలను తీసేసి బహుళ అంతస్తుల నిర్మాణాలు కట్టేశారని కిషన్‌రెడ్డి తెలిపారు. 12వ కమర్షియల్ బొగ్గు గనుల వేలాన్ని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఈరోజు ఢిల్లీలో ప్రారంభించారు. ఇటీవలే బిలియన్ టన్ ఉత్పత్తి మైలు రాయిని కోల్ మినిస్ట్రీ చేరుకుందని తెలిపారు. ప్రపంచంలో కోల్ ఉత్పత్తిలో ఇండియా ముందుందని అన్నారు. కోల్ ఉత్పత్తి గ్రోత్ రేట్ పెరిగిందని వివరించారు. కోల్ రంగంలో ఎన్నో సంస్కరణలను మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిందని చెప్పారు. దేశంలో కావాల్సిన విద్యుత్ తయారీకి కోల్ ఉత్పత్తి కీలకమని అన్నారు. కోల్ గనుల వేలం పారదర్శకంగా జరుగుతోందని చెప్పారు. 11వ కోల్‌మైన్స్ కమర్షియల్ వేలంలో అత్యధిక ఆదాయం వచ్చిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## అలా అయితే రాజకీయాలకు గుడ్ బై

హైదరాబాద్, మార్చి 27: తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు వాడి వేడిగా జరుగుతున్నాయి. ఆ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సవాల్ విసిరారు. సిరిసిల్ల, కొడంగల్.. ఏ నియోజకవర్గానికైనా వెళ్తామంటూ ఛాయస్ సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ వదిలేశారు.

2లో

## ఎల్ఎస్ఆర్ లీల.. రూ. 14 లక్షల భూమికి రూ. 28 కోట్ల ఎల్ఆర్ఎస్ ఛార్జెస్..



ఒక బల్బ్, ఫ్యాన్ వాడితేనే.. వేలల్లో కరెంట్ బిల్లులు వచ్చిన సంఘటనలు తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో చూశాం. అసలు బిజినెస్సే లేని వారికి కోట్లలో ట్యాక్స్ కట్టాలంటూ ఐటీ నుంచి నోటీసులు రావడమూ చూశాం.. మరి 14 లక్షల విలువైన భూమి రిజిస్ట్రేషన్ కోసం రూ. 28 కోట్లు కట్టమనడం ఎప్పుడైనా చూశారా.. అయితే, మీరు ఎల్ఆర్ఎస్ చేయించుకోవాల్సిందే. అవును.. ఎల్ఆర్ఎస్ పోర్టల్‌లో భూముల రిజిస్ట్రేషన్

## హైదరాబాద్‌లో కొత్త సైబర్ స్కామ్..

రోజుకో కొత్త రకం క్రైమ్. సైబర్ నేరగాళ్ల ఆలోచనలకు అడ్డూ అదుపు లేకుండా పోతుంది. ఒక అంశంపై ప్రజలకు అవగాహన కల్పిస్తుంటే.. మరో కొత్త క్రియేటివ్ థాట్‌తో దూసుకొస్తున్నారు స్కామర్లు. ప్రజల సొమ్మును ఖాతాల నుంచి తెలివిగా దోచేస్తున్నారు. తాజాగా హైదరాబాద్‌లో విద్యుత్ వినియోగదారులను లక్ష్యంగా చేసుకుని కొత్త స్కామ్ జరుగుతోంది. బిల్లు చెల్లించకపోవడంతో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని స్కామర్లు నకిలీ సందేశాలు పంపుతున్నారు. వాటిని నిజమే అని నమ్మి పలువురు మోసపోతున్నారు. ఒక వినియోగదారుడు రిసీవ్ చేసుకున్న మెసేజ్ మీ ముందు ఉ

2లో

NH paper 28-03-25 (4).pmd 1 3/28/2025, 1:20 AM

## అలా అయితే రాజకీయాలకు గుడ్ బై

ఏ గ్రామంలోనైనా 100 శాతం రైతు బంధు పూర్తయిందని నిరూపిస్తారా? అంటూ ప్రభుత్వానికి ఆయన సవాల్ విసిరారు. నిరూపిస్తే రాజకీయల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని రేవంత్ సర్కార్‌కు కేటీఆర్ స్పష్టం చేశారు రైతుబంధు ఆపిందే కాంగ్రెస్ పార్టీ అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. పైగా తమపై ఆరోపణలు గుప్పిస్తున్నారంటూ అధికార పక్ష నేతలపై మండిపడ్డారు. అప్పులు పుట్టడం లేదంటూనే భారీగా అప్పులు చేస్తున్నారంటూ రేవంత్ సర్కార్‌కు కేటీఆర్ చురకలంటించారు. కొత్త టెండర్లకు డబ్బులున్నాయి కానీ.. గ్యారంటీల అమలుకు మాత్రం నగదు లేదా? అని రేవంత్ ప్రభుత్వాన్ని సభ సాక్షిగా నిలదీశారు.రేవంత్ రెడ్డి ఎందుకు జైలుకు వెళ్లారని కేటీఆర్ వ్యంగ్యంగా ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి నివాసంపై డ్రోన్ ఎగరేస్తే ఊరుకుంటారా? అని సందేహం వ్యక్తం చేశారు. కుటుంబాలు మీకే ఉంటాయా? మాకు ఉండవా? అని ప్రభుత్వంలోని పెద్దలను కేటీఆర్ నిలదీశారు. ఒకరిని జైలుకు పంపే అధికారం ముఖ్యమంత్రికి ఉండదని ఈ సందర్భంగా కేటీఆర్ చెప్పారు. నేరాలు నిర్ధారించేది, జైలుకు పంపేది కోర్టులు మాత్రమేని ఈ సందర్భంగా కేటీఆర్ సభలో స్పష్టం చేశారు. ఓ వైపు కక్ష సాధింపులు లేవంటున్నారు.. అయినా తమ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన పలు పథకాలను ఎందుకు ఆపారని ప్రభుత్వాన్ని బల్లగుద్ది మరి కేటీఆర్ ప్రశ్నించారు. ప్రజలు వీళ్లను గోల్డ్ అనుకున్నారని.. కానీ వీళ్లు రోల్డ్ గోల్డ్ అంటూ కాంగ్రెస్ నేతలను కేటీఆర్ వ్యంగ్యాంగా విమర్శించారు. ఫార్మా సిటీపై ప్రజల్లో ఉన్న అనుమానాలు నివృత్తి చేయాలని రేవంత్ సర్కార్‌ను కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతులకు పెట్టుబడి సాయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు బంధు పథకాన్ని అమలు చేస్తుంది. ఈ పథకంలో భాగంగా రైతులందరికి పెట్టుబడి సాయం చేశామని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. అయితే ఈ సాయం అందరికి అందలేదంటూ ప్రతిపక్షం బీఆర్ఎస్ ఆరోపిస్తుంది. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్‌లో కానీ.. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్లలో కానీ పర్యటిద్దాం. ఈ రెండు నియోజకవర్గాల్లో రైతులకు రైతు బంధు సాయం నగదు అందినట్లు రుజువు అయితే తాను రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు.

మరోవైపు ఎన్నికల సందర్భంగా పలు హామీలు ఇచ్చి.. అధికారంలోకి వచ్చిన అనంతరం వాటిని అమలు చేయడం లేదంటూ అధికార కాంగ్రెస్ నేతలపై బీఆర్ఎస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తమ ప్రభుత్వంలో అన్ని పథకాలు వల్ల ప్రజలు లబ్ధి పొందుతున్నారన్నారు. అలాగే గత బీఆర్ఎస్ పాలనలో రూ. లక్షల కోట్లు అప్పులు చేశారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి కేటీఆర్ తనదైన శైలిలో స్పందించారు. ఆ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు.

## హైదరాబాద్‌లో కొత్త సైబర్ స్కామ్..

ంచబోతున్నాం.“డియర్ సర్, గత నెల బిల్లు అప్‌డేట్ కాకపోవడంతో ఈరోజు రాత్రి 7:30 గంటల తర్వాత మీ విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. వెంటనే వాట్సాప్ నంబర్‌కు కాల్ చేయండి.” అని ఆ సందేశం సారాంశం.ఆ మెసేజ్ నిజమే అనుకుని వినియోగదారుడు ఇచ్చిన నంబర్‌కు కాల్ చేసిన తర్వాత%ొ% మోసగాళ్ళు పేమెంట్‌ను ప్రాసెస్ చేయడానికి%ొ% డెబిట్ లేదా క్రెడిట్ కార్డ్ వివరాలు ఇవ్వాలని కోరతారు. కొన్నిసార్లు.. బాధితులకు ఫేక్ పేమెంట్ లింక్‌లను పంపుతారు. ఈ మార్గాల్లో విద్యుత్ వినియోగదారుల బ్యాంకింగ్ వివరాలను పొంది.. కేటుగాళ్లు తమ పని మొదలెడతారు. ఆపై నిమిషాల వ్యవధిలోనే మీ ఖాతాల నుంచి నగదు కట్ అవుతాయి. తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ వ్యక్తిగత మొబైల్ నంబర్ల నుండి సందేశాలను పంపదని వినియోగదారులు గమనించాలి. కంపెనీ పంపే అధికారిక సందేశాలలో ఎల్లప్పుడూ విభాగం పేరు, సర్వీస్ నంబర్, వినియోగదారు పేరు, బిల్లు తదితర అంశాలు ఉంటాయి. అందుకే బీ అలెర్ట్.

## రాయితీపై వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు పొందుకునేందుకు దరఖాస్తుల స్వీకరణ

నాగారం, నమస్తే హైదరాబాద్ :(మార్చి 27) వ్యవసాయ యాంత్రీకరణ ఉప పథకం (ఎన్ఎంఏఎం ) కింద రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు,యంత్రాలు పొందుకునేందుకు అర్హులైన మహిళ రైతులు ఈ నెల 29వ తారీకు లోగా దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కృష్ణ కాంత్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ 2024 – 25 ఆర్థిక సంవత్సరంలో 40 – 50% సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు ఇచ్చేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలు ఇవ్వడం జరిగింది. నాగారం మండలంలో బ్యాటరీ స్ప్రేయర్స్–6, పవర్ స్ప్రేయర్స్ –5, రోటావేటర్స్ –2 ,(డిస్క్ హారోస్ ,కల్టివేటర్స్, ఎంబి ప్లవ్ ,కేజ్ వీల్స్)–3,బండ్ ఫార్మర్–1 తదితర పనిముట్లు రాయితీపై ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, ఆసక్తి, అర్హత గల రైతులు వెంటనే దరఖాస్తుతో పాటు ఫొటో, కొత్త పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ జిరాక్స్, ట్రాక్టర్ తో పని చేసే యంత్రాలకు ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ పత్రాలు జత చేసి దరఖాస్తు ఫారంను రైతు వేదిక/ మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.



## ఎల్ఎస్ఆర్ లీల.. రూ. 14 లక్షల భూమికి రూ. 28 కోట్ల ఎల్ఆర్ఎస్ ఛార్జెస్..

చేయించుకోవాలనుకునే వారికి రకరకాల అనుభవాలు ఎదురవుతున్నాయి. భూమికి రిజిస్ట్రేషన్ లేక ఒక సమస్య అయితే.. ఎల్ఆర్ఎస్ పోర్టల్‌లోని తప్పులు వినియోగదారులకు మరో తలనొప్పిగా మారాయి. ఇంతకీ ఏం జరిగింది.. ఎల్ఆర్ఎస్ గురించి జనాలు ఎందుకు భయపడుతున్నారు.. ఎల్ఆర్ఎస్ పోర్టల్‌పై వస్తున్న ఆరోపణలు, విమర్శలు ఏంటి.. సవివరంగా..వేలల్లో విద్యుత్ బిల్లులు, ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారుల నుంచి తప్పుడు నోటీసులు అంటే.. ఆయా శాఖల్లోని అధికారుల నిర్లక్ష్యమని అంటుంటారు. కానీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎల్ఆర్ఎస్ విషయంలోనూ ఇదే రీతిన జరుగుతోంది. ఎల్ఆర్ఎస్ పేరుతో పేదలకు కొంత మొత్తంతోనే తమ భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ.. వాస్తవ పరిస్థితులు మాత్రం అందుకు విరుద్ధంగా ఉన్నాయి. తాజాగా ఓ వ్యక్తికి 1300 గజాల స్థలం ఉంది. దాని వీలువ రిజిస్ట్రేషన్ శాఖ ప్రకారం అక్షరాల రూ. 14, 52, 000 లక్షలు ఉంది. కానీ, ఎల్ఆర్ఎస్ చేయించుకుందామని రిజిస్ట్రేషన్ ఆఫీసుకు వెళితే.. అక్కడ ఆ బిల్లు, ఈ బిల్లు అంటూ ఏకంగా రూ. 28, 94, 48, 603 కోట్లకు పైగా ఛార్జీలు కట్టాలని చెబుతున్నారు. ఇది చూసి భూమిని యజమాని అవాక్కయ్యారు. ఇటీవల ఎల్ఆర్ఎస్‌ను రాష్ట్ర ప్రభుత్వం తెరపైకి తీసుకువచ్చింది. నోటరీ ల్యాండ్స్ గానీ, లే అవుట్‌లో ఉన్న భూములను రెగ్యులరైజ్ చేసుకొనే అవకాశాన్ని ప్రజలకు కల్పించింది. అది కూడా 25 శాతం తగ్గింపు ధరతో ఈ ఎల్ఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చిందీ ప్రభుత్వం. అయితే తెలంగాణలో భూములు మార్కెట్ విలువ రూ.లక్షల్లో ఉంటే.. ఈ ఎల్ఆర్ఎస్ వెబ్‌సైట్‌లో మాత్రం వాటి రిజిస్ట్రేషన్ ఛార్జీలను రూ. కోట్లలో చూపిస్తుంది. అది కూడా కొన్ని వందల రెట్లలో చూపిస్తుండడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. దీంతో ఎల్ఎస్ఆర్ వెబ్‌సైట్‌లో అంతా తప్పుల తడకగా ఉందనే విమర్శలు సైతం వెల్లువెత్తుతోన్నాయి. ఇక ఈ ఎల్ఆర్ఎస్ చేసుకోవడానికి ప్రభుత్వం 2025, మార్చి 31వ తేదీ వరకు గడువు ఇచ్చింది. అంటే మరో రెండు రోజులు మాత్రమే ఎల్ఆర్ఎస్‌కు ఛాన్స్ ఉంది. ఇలాంటి సమయంలో ఎల్ఆర్ఎస్ పోర్టల్‌లో తప్పులు రావడం, అది కూడా భారీ మిస్టేక్స్ అవడంతో వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ ధర లక్షల్లో ఉంటే.. వెబ్‌సైట్‌లో మాత్రం అడ్డమైన ఛార్జీల పేరుతో కోట్ల రూపాయిలు చూపిస్తుండడంతో భూములు రిజిస్ట్రేషన్ చేయించుకునే వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓవైపు గడువు ముగుస్తుండటం.. మరోవైపు ఇలా తప్పుడు అమౌంట్ చూపించడంతో ఏం చేయాలో తెలియక వారు ఆందోళనకు గురవుతున్నారు. దీనిపై ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని, తప్పులను సరి చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## నిజమైన ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు కల్పించాలి – ఎర్ర అనుదీప్



నాగారం, నమస్తే హైదరాబాద్ :(మార్చి 27) నిజమైన ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎర్ర అనుదీప్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గురువారం ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ధ్యేయంగా ఉద్యమంలో ఆటలాడి పాటలు పాడి ధూంధాం వేదికల మీద,అనేక స్టేజీల మీద కాలికి గజ్జ కట్టి గొంగడి భుజాన వేసుకొని ఊరురా తిరిగి ఆంధ్ర పాలకులు తెలంగాణ సంపదను దోచుకుంటున్న విషయాన్ని కళ్ళకు కట్టినట్టుగా ఆట పాటల రూపంలో ప్రజలకు వివరించి రాష్ట్ర సాధన కోసం నిరంతరం కృషి చేసిన నిజమైన ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగం ఇవ్వకుండా గత ప్రభుత్వం వాళ్లకు అనుకూలమైన వాళ్ళకే ఇచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా నిజమైన నిరుద్యోగ ఉద్యమ కళాకారులకు ఉద్యోగాలు ఇచ్చి వాళ్ళ బ్రతుకుల్లో వెలుగులు నింపాలని శాసన సభలో మాట్లాడిన సిర్పూర్ కాగాజ్ నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ కి, చట్టసభలో మాట్లాడిన ఎమ్మెల్సీ సుదర్శన్ కి వారు కృతజ్ఞతలు తెలుపారు. రాష్ట్రం సాధించడం కోసం కీలక పాత్ర పోషించి ఒక పూట తిని రెండు పూటలు పస్తులు ఉండి రాష్ట సాధన కోసం కాలికి గజ్జె కట్టి అట అడి పాట పాడిన నిజమైన కళాకారులు ఈరోజు ఉద్యోగాలు రాక బైట ఉన్నారని,గత ప్రభుత్వం లో సారధి ఉద్యోగాలు అన్ని రికమెండేషన్లతో డబ్బులు ఇచ్చిన వాళ్లకి మాత్రమే ఇచ్చి అసలైన కళాకారులకి అన్యాయం చేసినారని, ఇప్పుడు ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలల్లో నిజమైన ఉద్యమ కలకారులకు ఉద్యోగాలు ఇస్తాను అని మాట ఇవ్వడం జరిగిందని, అందుకు గాను స్థానిక సంస్థల ఎన్నికల ముందే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాయందు దయతో సారధిలో నిజమైన ఉద్యమ నిరుద్యోగ కలకారులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నిరుద్యోగ కళాకారుల సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పేరాల యాదగిరి, చింత స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ ఒకటో తారీకు నుండి సన్న బియ్యం పంపిణీ - తహసిల్దార్ బ్రహ్మయ్య



నాగారం నమస్తే హైదరాబాద్: (మార్చి 27 ) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం ప్రోగ్రాముసు 1 ఏప్రిల్ 2025 నాడు ప్రారంభించి రేషన్ కార్డ్ దారులు అందరికీ సన్న బియ్యం అందజేయనున్నట్లు తహసీల్దార్ బ్రహ్మయ్య తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మీరు మీ షాప్ నందు గల పాత బియ్యం స్టాకును ఆన్లైన్లో చూపిన ప్రకారంగా జాగ్రత్తగా ఒక రూములో లేదా ఒక పక్కభాగంలో నిలువ చేసుకొని కార్డుదారులకు సన్న బియ్యం మాత్రమే పంపిణీ చేయవలసినదిగా మండలంలోని రేషన్ డీలర్లకు ఆదేశించనైనది. మీ షాపు నందు పండుగ వాతావరణం ఉండేటట్లుగా మామిడి తోరణాలు, ముగ్గులు వేసుకొని గ్రామ పెద్దలసమక్షంలో ప్రారంభించాలని, ఇట్టి ప్రోగ్రాం లో కార్డుదారులతో చాలా మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని ఆ రోజున ఉదయం 8 గంటలకే మీయొక్క షాపును ఓపెన్ చేసి పంపిణీ స్టార్ట్ చేయటకై రేషన్ షాపు డీలర్లను ఆదేశించడం జరిగిందని తెలియచేశారు.ఇట్టి మొత్తం ప్రోగ్రామును సంబంధిత మండల గిర్దావార్లు పర్యవేక్షించవలసినదిగా ఆదేశించనైనది.ఎట్టి పరిస్థితులలోనూ పాత బియ్యమును కార్డుదారులకు పంపిణీ చేయకూడదు, ఇది తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకు మీ వద్ద ఉన్న స్టాక్ ను జాగ్రత్తపరచవలసినదిగా రేషన్ డీలర్లకు ఆదేశించనైనది అని అన్నారు.

## నడదే రాజ నరసింహారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన నడిదే రాజనర్సింహ రెడ్డి ఇటీవల మరణించగా గురువారం విషయం తెలుసుకున్న మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నడిదే రాజనర్సింహ రెడ్డి ఇంటి దగ్గరికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి ఆ కుటుంబ సభ్యులను పరమర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, సందర్భంగా మాట్లాడుతూ బి ఆర్ఎస్ పార్టీ కోసం కష్టపడ్డ నాయకులను కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు, జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి, మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు బానోతు నవీన్ నాయక్, ఏల సుందర్, నడిదే రాజిరెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా అన్నెపర్తి జ్ఞానసుందర్



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చ్ 27 :తుంగతుర్తి మండల కేంద్రంలోని జూనియర్ కోర్టు సివిల్ ఆవరణలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఎన్నికల అధికారి వంగాల నాగరాజు ఆధ్వర్యంలో గురువారం బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. ఈ మేరకు అధ్యక్షులుగా అన్నెపర్తి జ్ఞానసుందర్, ఉపాధ్యక్షులుగా కారింగుల వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రెటరీగా ఎండి.పర్వీన్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా రాజారాం, ఈసీ మెంబర్ గా బానోతు ప్రతాప్, కోశాధికారిగా బానోతు సతీష్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన అన్నెపర్తి జ్ఞానసుందర్ మాట్లాడుతూ కోర్టు భవన నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని, న్యాయవాదులకు ఇంటి స్థలాలతో పాటు సబ్ కోర్టు నిర్మాణం కోసం పోరాడతానని, అదేవిధంగా గ్రామాల్లో న్యాయ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు చేపడతామని, ఈ ప్రాంతంలో కోర్టు నిర్మాణం స్థలం కోసం ఎంతో పోరాటం చేశానని, ఆ పోరాటంతో దాదాపు 3 ఎకరాల వరకు ప్రభుత్వ భూమి కేటాయించడం జరిగిందని, ఆ స్థలంలోనే పక్కా ప్రభుత్వ భవన నిర్మాణంతో పాటు కక్షిదారులకు ఎవరికి కూడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులతో భవన నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. ఎన్నికల్లో తన గెలుపు కోసం కృషి చేసిన న్యాయవాదులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# మౌలిక సదుపాయాల కల్పనతోనె గ్రామాల సమగ్ర అభివృద్ధి

## గ్రామీణ ప్రాంతాల అభివృద్దే ఎమ్మెల్యే లక్ష్యం

## అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

## కాంగ్రెస్ పార్టీ నాయకులకు దాయం ఝాన్సీ రాజిరెడ్డి

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చి 27: గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో సమగ్ర అభివృద్ధి సాధ్యమని అందుకు తుంగతుర్తి శాసనసభ్యులు అహర్నిశలు కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో ఎమ్మెల్యే సహకారంతో మంజూరైన సిసి రోడ్డు కు శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఎమ్మెల్యేగా గెలిచిన నాటినుండి మందుల సామెల్ కోట్ల రూపాయలతో గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు, సైడ్ కాలువలు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే పనిచేస్తున్నారని ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ పులుగుజ్జ



యాకయ్య, అబ్బగాని వెంకన్న, మాజీ ఎంపిటిసి దాయం సుజాత,లింగయ్య, వీధివాసులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం లో పేద రెడ్లకు అవకాశం

## అగ్రవర్ణ పేదలకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు

## కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి




నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చి 27:
రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడం కోసం ప్రభుత్వం చేపట్టిన రాజివ్ యువ వికాసం పథకంలో అగ్రవర్ణ పేదలకు అవకాశం కల్పించడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్, కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో ఈబీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి దాని ద్వారా ఈ పథకాన్ని అమలు చేయాలని పేర్కొన్నారు. ఉపాధి లేక తీవ్ర నిరాశలో ఉన్న పేద యువతి యువకులందరికి ఈ పథకం ద్వారా ఎంతో మేలు జరుగుతుందని వారు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (ఈ బీసీ) కు యూనిట్ల కు ప్రత్యేక నిధులు కేటాయించి మంజూరు చేయడం హర్షించ దగ్గ విషయం అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద అర్హులైన యువకులకు ప్రభుత్వం రూ.4 లక్షల వరకు ఆర్థిక సాయం చేయనుందని తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఈబిసి వర్గాలకు చెందిన యువత ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని కోరారు.

## వాన కొండయ్య గుట్ట లక్ష్మీనరసింహస్వామినీ దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్): దేవరుప్పుల మండలం కడవెండి గ్రామ శివారులో శ్రీ వాన కొండ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న పిసిసి మెంబర్ లకావత్ లక్ష్మీనారాయణ. మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు భుక్య సజ్జన్, రామచంద్ర, గుగులోతు రాజేందర్, వీరన్న, యాదన్న, నరసింహ అబ్దుల్ , శీను,యాకన్న,సోమన్న, నరేందర్, శ్రీకాంత్, వెంకన్న, తదితరులు, పాల్గొన్నారు.





# తోటకూరి యాదయ్య చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ వార్డు సభ్యుడు తోటకూరి రామ చందర్, వారి తండ్రి తోటకూరి యాదయ్య ఇటీవల మృతిచెందగా, గురువారం విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మృతి చెందిన యాదయ్య ఇంటి దగ్గరికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఈ సందర్భంగా మాట్లాడుతూ. బిఆర్ఎస్ పార్టీ నాయకుడు తోటకూరి యాదయ్య చనిపోవడం చాలా బాధాకర విషయం అని తెలిపారు, ఆ కుటుంబానికి బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు, దేవరుప్పుల మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఏ కష్టం వచ్చిన ఆదుకుంటానని కొనియాడారు, ప్రతి కార్యకర్తను నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు, ఈ కార్యక్రమంలో,జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు పల్లసుందర్ రాంరెడ్డి, మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, ఏల సోమ సుందర్, తోటకూరి కృష్ణయ్య, గ్రామ అధ్యక్షుడు లోడంగి వెంకటేశ్వర్లు, మండల యూత్ అధ్యక్షుడు బానోతు నవీన్ నాయక్, మాజీ ఏఎంసి డైరెక్టర్ కూతాటి నర్సింహులు, గండిపల్లి యాకయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు,పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే గాంధీ

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : పవిత్ర రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ రామ్ నగర్ ఏ బ్లాక్ కాలనీ లో సీనియర్ నాయకులు చాంద్ పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన దవాత్– ఏ – ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దెట్కువ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం ను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా అభినదించదగ్గ విషయం అని అదేవిధంగా తెలంగాణకు ప్రత్యేకమైన "గంగా జమునా తెహజీబ్" మరింతగా పరిఢవిల్లాలని, రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని కోరారు. కుల మతం జాతి భేదం లేకుండా తెలంగాణ జాతి అంతా ఒకటే అని , ఆ దేవుడి కరుణకటాక్షాలు పొందేందుకు దేవుడి కృపకు దగ్గర కాగలమనేది ప్రతి ముస్లిం సోదరుల ప్రగాఢ విశ్వాసము అందుకే ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకుని నియమ నిబంధనలు పాటించి ఉపవాస కఠోర దీక్షతో ప్రార్థనలు చేస్తారన్నారు.



# అక్రమంగా పిడిఎస్ బియ్యం తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు



దేవర్పుల (నమస్తే హైదరాబాద్): అక్రమంగా పిడిఎస్ బియ్యం తరలిస్తుండగా సింగరాజుపల్లి గ్రామం దగ్గర టీఎస్ 30టి 8934 గల అశోక్ లీలా%శీ%డ్ వాహనం పోలీసులు తనిఖీ చేసి 25 క్వింటాళ్లు పీడీఎస్ బియ్యం తరలిస్తున్న గుగులోత్ రాజు పుట్టగూడెం కి చెందిన వ్యక్తి పై కేసు నమోదు చేసి అట్టి బియ్యం గల వాహనాన్ని పి ఎస్ కి తరలించారు ఇటువంటి నేరాలకు ఎవరైన పాల్పడితే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సృజన్ కుమార్ తెలిపారు.

# మావోయిస్టు నేత సుధాకర్ కు నివాళులు అర్పించిన నమిండ్ల



**నమస్తే హైదరాబాద్ :** :మావోయిస్టు నేత అంకేశ్వరపు సుధాకర్ కు కాంగ్రెస్ పార్టీ జై బాపూ,జై భీమ్,జై సంవిధాన్ రాష్ట్ర కో ఆర్డినేటర్,టీపీసీసీ పూర్వ జనరల్ సెక్రటరీ నమిండ్ల శ్రీనివాస్ నివాళులు అర్పించారు.కాజీపేట మండలంలోని తరాలపల్లి గ్రామానికి చెందిన అంకేశ్వరపు సారయ్య అలియాస్ సుధాకర్ అసువులు బాసారు.గురువారం ఉదయం తరాలపల్లిలోని సారయ్య స్వగృహానికి ఆయన భౌతికకాయం చేరుకోగా కాంగ్రెస్ పార్టీ జై బాపూ,జై భీమ్,జై సంవిధాన్ రాష్ట్ర కో ఆర్డినేటర్,టీపీసీసీ పూర్వ జనరల్ సెక్రటరీ నమిండ్ల శ్రీనివాస్ సారయ్య భౌతికకాయంపై పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్,మాజీ సర్పంచ్ పుల్యాల యాదవ్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు బషీర్,వేల్పుగొండ చంద్రుడు, ఎర్ర గణేష్,కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు దుబ్బాక మోహన్ గౌడ్,డేవిడ్,జవాజి రమేష్, మనుపాటి రాజు,ఇల్లందుల సంతోష్,రిపీక వినయ్, పోలేపాక వినయ్, తదితరులు ఉన్నారు.

# ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధూంధాం కళాకారుడు గట్ట గల్ల సంజీవ కు ఘనంగా సన్మానం

**జనగాం (నమస్తే హైదరాబాద్ ):** తెలంగాణ ధూంధాం కళాకారుడు కవి గాయకుడు గట్ట గల్ల సంజీవ కు ఢిల్లీలో ఘన సన్మానం సందర్భంగా ఇండియన్ కరెన్సీ నోట్ల మీద డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటోను ముద్రించాలని డిమాండ్ చేస్తూ జేరిపోతుల పరుశురాం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద బుధవారం వందమంది కళాకారులతో ధూంధాం ప్రోగ్రాం నిర్వహించి ప్రముఖ ధూంధాం కళాకారుడు కవి గాయకుడు గట్ట గల్ల సంజీవ కు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపించిన మేధావి అంబేద్కర్ అని తెలిపారు, ఆనాడు పరాయి పాలనలో ఉన్న మన దేశంలో ఉన్న ఆర్థిక పరిస్థితులని సరిదిద్ది, దేశంలో నూతనంగా ఆర్థిక విధానాలను ప్రవేశపెట్టిన బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని కరెన్సీ నోట్లో మీద తప్పకుండా ముద్రించాలని ఆయన డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో, ఎంపీ ఈటెల రాజేందర్, ఆర్ కిష్టయ్య, కృష్ణ మోహన్ రావు, ప్రసిద్ధ ధూంధాం కళాకారులు ఏపూరి సోమన్న, చెరుకు మల్లిక, ముక్కెర సంపత్, రామంచ భారత్, రేలా రేలా గంగా, మరి కొంతమంది, కళాకారులు,పాల్గొన్నారు.





# క్యూరింగ్ లేదు అధికారి పర్యవేక్షణ లేదు





**నమస్తే హైదరాబాద్ :** :వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామం నుండి పర్వతగిరి బిటి రోడ్డు నిర్మాణం గత 6 నెలలుగా కొనసాగుతూనే ఉంది.అయితే అయిన పనులకు అధికారి పర్యవేక్షణ లేక కనీసం క్యూరింగ్ చేసి పని కూడా చెయ్యడం లేదు.గత వారం క్యూరింగ్ ఎందుకు చెయ్యలేదని ఏ.ఈ అభిలాష్ ను వివరణ కోరగా మోటార్లు రిపేర్ వచ్చాయని తెలిపాడు.రిపేర్ అయినవి క్యూరింగ్ చేస్తున్నామని తెలిపినప్పటికి గురువారం అటుగా వెళ్లగా కల్వర్టులకు క్యూరింగ్ చేయకపోగా 10:00 గంటలైనా కనీసం గుత్తేదారు, సూపర్వైజర్,అధికారి పర్యవేక్షణ కూడా లేకపోవడం గమనార్హం.రోడ్డు పొడుగుతా ఉన్న రైతుల పొలాల్లో ఉన్నటువంటి సైపోన్స్ పగలకొడుతూ చేతికొచ్చిన పంటకు నీరందకుండా చేస్తున్నారని రైతులకు పంట నష్టం వచ్చేలా చేస్తున్నాడని అధికారి పర్యవేక్షణ లేకపోవడమే కారణమని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.స్థానికంగా ఉండి పనులను పర్యవేక్షించాల్సిన అధికారి కనీసం ఈ సమయానికి కూడా అధికారి పత్తాలేదని రైతులు తెలిపారు.

# తై బజార్ బహిరంగ వేలం నిలుపుదలకై కమిషనర్ కి వినతి పత్రం అందించిన బిఆర్ఎస్ నాయకులు




**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) :** పీర్జాదిగూడ నగర పాలక సంస్థ పరిధిలో 2025-26 సం?రాని గాను తైబజారు రుసుము వసూలు చేసే హక్కును లీజుకు ఇచ్చుటకు నిర్వహించబడు బహిరంగ వేలం నిలుపుదలకై మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ త్రిలేశ్వర రావుకి వినతిపత్రం అందజేశారు.సందర్భం : లేఖ నెం. ఎ1/242/2022, తేది: 24.03.2025 పైన పేర్కొన్న లేఖకు సంబంధించి, మీరు 2025-26 సం?రాని గాను తైబజారు రుసుము సేకరించేందుకు బహిరంగ వేలం నిర్వహించాలని నోటీసు విడుదల చేసిన విషయం విదితమే విభిన్నమైన వ్యాపారాలు చేసుకుంటూ చిన్న వ్యాపారులు వారి జీవనోపాధిని సాగిస్తూ వారు ఆర్థికంగా బలోపేతం కాగలరు అన్నమానవతాధృక్పథంతో తైబజారు రుసుము వసూలు చేయకూడదు అని గత మా పాలకవర్గం తీర్మానించింది ఈ నిర్ణయం పట్ల చిన్న వ్యాపారులు ప్రజానికం సానుకూలంగా స్పందించారు. ఒక మహిళకు సాధికారత కల్పిస్తే మెత్తం సమాజాన్నేఉద్ధరించినట్లు అవుతుంది అన్న సదాశయంతో మా పాలక వర్గం తీసుకున్న నిర్ణయం మహిళలకు ఆర్థిక చేయూతనిచ్చింది మహిళాసాధికారిత సాకారానికి నాంది పలికింది.సామాన్యుల సంతోషమే పాలకునికి సంతోషం కలిగిస్తుంది వారి సంక్షేమమే పాలకునికి సంక్షేమం.తైబజారు రుసుము సేకరించేందుకు బహిరంగ వేలం ప్రక్రియను పరిశీలించినపుడు, గతంలో వేలం దక్కించుకున్న వ్యక్తులు నిర్దేశిత రుసుము కంటే ఆధిక మెత్తంలో రుసుం వసూళ్ళకు పాల్పడేవారు. దౌర్జన్యాలు అసాంఘిక శక్తుల అరాచకాలు శాంతి భద్రతలకు విఘాతంగా పరిణమించేవి. ఇలాంటి దుశ్చర్యలను ఆరికట్టటానికే మా పాలకవర్గం తైబజారు రుసుము వసూలు చేయకూడదు ఆని తీర్మానించింది .

పాలనాయంత్రాంగం మరియు పాలకుల ప్రాథమిక లక్ష్యం ప్రజల కోసం పనిచేయడమే, అలాగే ప్రభుత్వం కూడా స్వీయ ఉపాధి చేసుకునే మహిళలు మరియు యువకులను, ముఖ్యంగా చిన్న వ్యాపారుల ప్రోత్సహించేదుకు అనేక కార్యక్రమాలు రూపొందించి ,అమలు పరిచి, చిన్న వ్యాపారాలను ప్రోత్సహిస్తున్నాయి అన్నది సుస్పష్టం .

నేడు రేపు మరునాడు ప్రజలను ఒప్పించి ముందుకు సాగాలి ప్రజాస్వామ్యంలో ఇది నిరంతర ప్రక్రియ: ఈ ప్రక్రియ విధివిధానాల రూపకల్పన అమలు ఆధికారులదే. ఆధికారులు ఎంత సమర్ధవంతంగా సహేతుకంగా ఆశావాద ధృక్పథంతో పనిచేస్తారో వారు అంత మన్నన పొందుతారు. అందువల్ల, పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలో 2025-26 సం?రాని గాను తైబజారు రుసుము వసూలు చేసే హక్కును లీజుకు ఇచ్చుటకు నిర్వహించబడు బహిరంగ వేలం నిర్వహించకుండా ఆప్రకియను నిలిపివేసి ఇతర మార్గాలను అన్వేషించవలసిన అవసరం ఉంది . ఈ దిశగా మీరు ఆలోచించి ఆన్ని విషయాలు పరిగణంలోకి తీసుకుని సానుకూల నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నాను. ఆభివృద్ధి , సంక్షేమం పాలనా రధానికి రెండు చక్రాలు. అధికార పగ్గాలతో ఈ రధాన్ని చాకచక్యంగా సారధ్యం చేసేవాడు నిజమైన పరిపాలనా సారధి". తైబజారు రుసుము వసూలు చేసే హక్కును లీజుకు ఇచ్చుటకు నిర్వహించబడు బహిరంగ వేలం ప్రకియ నిలిపివేత చర్య ఎంతోమంది చిన్న వ్యాపారులకు , మహిళలకు ఆర్ధిక చేయూతనిస్తుందనేది నిర్వివాదాంశం . వారి ఆర్ధిక స్దితి పెరగటం వల్ల ఇతర మార్గాల ద్వార , పీర్జాదిగూడ నగర పాలక సంస్థ కు ఆదాయం చేకురుతుంది.. మీరు మరింత అనుకూలమైన పరిష్కారాన్ని అందిస్తారని ఆశిస్తున్నాము.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్,మధుసూదన్ రెడ్డి,దొంతిరి హరిశంకర్ రెడ్డి,లేతాకుల రఘుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్, నిర్మల, ప్రభు, బాలరాజు, వెంకట్ యాసరం శ్రీనివాస్, వెంకట్, పింగళి జోగి రెడ్డి, శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ యాంత్రికరణ పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

## మండల వ్యవసాయ శాఖ అధికారి విజయ్ కుమార్

**నమస్తే హైదరాబాద్ :** వ్యవసాయ యాంత్రికరణ పథకానికి మహిళా రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి విజయ్ కుమార్ తెలిపారు.వర్ధన్నపేట మండలంలో వ్యవసాయ భూమి కలిగి ఉండి వ్యవసాయం చేస్తున్న మహిళా రైతులకు వ్యవసాయ యాంత్రికరణ పథకంలో భాగంగా వ్యవసాయ యంత్ర పరికరాలు ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందజేయనున్నట్లు పేర్కొన్నారు.జనరల్ కేటగిరిలో 40,ఎస్సీ,ఎస్టి( చిన్న,సన్నకారు రైతులు) క్యాటగిరి వారికి 50% సబ్సిడీ ద్వారా అందించడం జరుగుతుందన్నారు.ఆసక్తి గల రైతులు తమ అప్లికేషన్ ఫారం నింపి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు లేదా మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.ఈ పథకం ద్వారా వర్ధన్నపేట మండలానికి 6 బ్యాటరీ స్ప్రేయర్లు,6 పవర్ స్ప్రేయర్లు,2 రోటవేటర్లు,1 సీడ్ డ్రిల్స్,3 ప్లవ్,1బ్రష్ కట్టర్,1 పవర్ విడర్,1 ట్రాక్టర్ యంత్రాలను కేటాయించినట్లు పేర్కొన్నారు.అర్హత కలిగిన రైతులు వీటి కోసం త్వరలోనే తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు.

# ఒంటిమామిడిపల్లి పాఠశాలకు మూడు పాఠశాలల విద్యార్థులు








నమస్తే హైదరాబాద్ : పీఎం శ్రీ ఒంటిమామిడిపల్లి ఉన్నత పాఠశాలలో జరుగుతున్న వివిధ రకాల కృత్యాధార బోధనా విధానాలు,సమ్మిళత విద్యా బోధన,సమాజ భాగస్వామ్యంతో అభివృద్ధి పదంలో నడుస్తున్న అనుసరణీయ విధానాలు మండలంలోని అన్ని పాఠశాలల్లో అమలు చేయాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.(ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్స్)పాఠశాలల జంటీకరణ కార్యక్రమంలో భాగంగా ఒంటిమామిడి పల్లి ఉన్నత పాఠశాలకు ముఖ్య అతిధిగా హాజరైన అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ పలు పాఠశాలల ఉపాధ్యాయులకు,విద్యార్థులకు ఈ కార్యక్రమం ద్వారా ఎలాంటి పరిజ్ఞానాన్ని సంపాదించుకోవచ్చో వివరించారు. 2023-24 తొలి దశ పిఎం శ్రీ పాఠశాలల్లో ఎంపికైన నాటి నుండి నేటి వరకు పాఠశాలకు పూర్వ ప్రాథమిక విద్యార్థులకు ఆట వస్తువులు,కృత్యాలు,బోధనాభ్యాసన సామాగ్రి, గణిత సర్కిల్,సైన్స్ సర్కిల్,యూత్ క్లబ్,ఎకో క్లబ్, బాలికలకు స్వయం రక్షణ కార్యక్రమంలో భాగంగా కరాటే శిక్షణ,సైన్స్ ల్యాబ్,ఆట వస్తువులు, చెత్త బుట్టలు,10 కంప్యూటర్లు,ప్రింటర్,గ్రంథాలయం, కిచెన్ గార్డెన్ తదితర సౌకర్యాల కల్పనలో భాగంగా ప్రభుత్వం దాదాపు పదిలక్షల రూపాయల నిధులను మంజూరు చేసింది. ఈ నిధుల ద్వారా ఇప్పటికే 300 మంది విద్యార్థులను నాగార్జున సాగర్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి సందర్శించి,క్షేత్ర పర్యటనలో భాగంగా జిల్లా సైన్స్ సెంటర్,భద్రకాళి బండ్,)వన విజ్ఞాన్ సందర్శించి,నిట్ వరంగల్ లో అన్ని రకాల ల్యాబ్ లు,క్లాస్ రూమ్ లు,లైబ్రరీ తో పాటు సీనియర్ ప్రొఫెసర్లతో భవిష్యత్తు నిర్మాణంలో కీలక సమయం ఈ పాఠశాల విద్యా అని అవగాహన కల్పించారు. అయితే ఈ పీఎం శ్రీ ఒంటిమామిడిపల్లి పాఠశాలలో జరుగుతున్న ఇంతటి అభివృద్ధి పనులను వివిధ పాఠశాలల ఉపాధ్యాయులకు,విద్యార్థులకు ప్రత్యేకంగా ఒకరోజు చూపించాలన్న జిల్లా అధికారుల ఆజ్ఞ మేరకు గురువారం పాఠశాలకు ఐనవోలు మండలంలోని గర్మిళ్లపల్లి, ముల్కలగూడెం,పెరుమాండ్లగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలకు చెందిన 120 మంది విద్యార్థులు 15 మంది ఉపాధ్యాయులు ఉదయమే ఒంటిమామిడిపల్లికి చేరుకొని పాఠశాల ఆవరణలో గల వివిధ రకాల ఆట వస్తువులతో ఆడుతూ పాడుతూ సందడి చేశారు. ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సైన్స్ ల్యాబ్,లైబ్రరీ,కంప్యూటర్ ల్యాబ్, ప్లే ఏరియా తదితర వసతులు అన్ని సందర్శించి సైన్స్ పట్ల,గణితం పట్ల,కంప్యూటర్ పట్ల అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో మరొక అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి పులి ఆనందం మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు,ప్రభుత్వం ఎన్నో రకాల సౌకర్యాలు కల్పిస్తోందని,వాటిని సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ఒంటిమామిడిపల్లి పాఠశాలలో జరుగుతున్న విద్యా అభివృద్ధి కార్యక్రమాలు ఆదర్శనీయం అనుసరణీయం అందుకే మూడు పాఠశాలల విద్యార్థులకు ఈ రోజు మన పాఠశాలను సందర్శించే అవకాశం కల్పించడం సంతోషంగా ఉందన్నారు. అందరూ విద్యార్థులకు చక్కటి అవకాశం కల్పించారని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ప్రశంసించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంద సదానందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సకినాబీ, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ పెండ్లి నవీన్, వైస్ చైర్మన్ గోనె రాజు,సభ్యులు తాటికాయల ఆనందం,మొహమ్మద్ ఇబ్రహీం,కరుణాకర్,రాజు, అడ్వైజర్ మొహమ్మద్ రఫీ,పాఠశాల ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో ఎస్సారెస్పీ కెనాల్ కాలువ పై చర్చించిన ఎమ్మెల్యే నాగరాజు



నమస్తే హైదరాబాద్ : :అసెంబ్లీలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఎస్సారెస్పీ కెనాల్ కాలువ పై చర్చించారు. ఎస్సారెస్పీ డిబిఎం 48 ప్రధానంగా కాకతీయ కెనాల్ ను గతంలో మంత్రిగా కడియం శ్రీహరి పని చేసినప్పుడు కెనాల్ ప్రారంభించడం జరిగింది. ఈ కెనాల్ ద్వారా ఒక నా వర్ధన్నపేట నియోజకవర్గమే కాకుండా మహబూబాబాద్,డోర్నకల్ నియోజకవర్గాల వరకు సుమారు 1లక్ష 50 వేల ఎకరాల సాగునీరు అందుతుంది. కాబట్టి దీనిని రీ జనరేషన్ చేయవలసిన బాధ్యత మన మీద ఉన్నది. ఎందుకంటే గత పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కెనాల్ కాలువలో పూడిక కాదు కదా శుభ్రం కూడా చేయలేదు. దీని వల్ల కెనాల్ కి నీరు విడుదల చేసినప్పుడు నీరు అంతా పక్కదారి పట్టి వృధా అవుతూ చివరి ఆయకట్టుకు సాగునీరు అందడం లేదు. మీ ద్వారా సంబంధిత నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించేలా కృషి చేయాలని అసెంబ్లీలో కోరారు.

# ప్రతి ఒక్కరు సామాజిక సేవా భావాన్ని అలవరుచుకోవాలి

## అనాధ పిల్లలు దేవుడి పిల్లలతో సమానం
## వారికి సేవ చేయడం నా అదృష్టం
## టీపీసీసీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చింతల నిర్మల రెడ్డి

నమస్తే హైదరాబాద్ : :ప్రతి ఒక్కరు సామాజిక సేవా భావాన్ని అలవరుచుకోవాలని టీపీసీసీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, నిర్మల చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చింతల నిర్మల రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం బోడుప్పల్ మండలం బి.ఆర్.జి.ఎఫ్ గ్రామ పంచాయతీ కాకతీయ కళా నగర్ ఆవరణలో శ్రీ లక్ష్మీ ప్రసన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఫైనల్ ఎగ్జామ్స్ సందర్భంగా చిన్న పిల్లలకి పెన్సిల్స్,బుక్స్,ప్యాడ్స్, పిల్లలకి కావాల్సిన స్టేషనరీ వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మల రెడ్డి హాజరై పిల్లలకి అందజేశారు. ఈ సందర్భంగా నిర్మల రెడ్డి మాట్లాడుతూ ఇంత చక్కని కార్యక్రమానికి తనను ఆహ్వానించడం చాలా సంతోషంగా భావిస్తున్నానని అన్నారు. ఇలాంటి సమాజ సేవ కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు ముందుండాలని,మనం వెళ్లేటప్పుడు మనతో వెంట డబ్బు రాదని,మనం చేసిన ఇలాంటి సమాజ సేవ కార్యక్రమాలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. అనాథలంటే దేవుడి పిల్లలు వారికి సేవ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. అనంతరం పిల్లలకి అన్నదానం చేశారు. ఇలాంటి సమాజ సేవా కార్యక్రమాలు మున్ముందు మరిన్ని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, విజ్ఞాన్ గ్రామర్ హైస్కూల్ ఇంచార్జి స్వప్న,వాణి, తదితరులు పాల్గొన్నారు.







# సాయిని నరేందర్ కు న్యాయం చేయాలి

## అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించిన సాయిని నరేందర్
## ఆయన భూమిని కబ్జా చేయడం,రహదారి నిర్మించడం సిగ్గుచేటు
## అక్రమార్కులకు మున్సిపల్,ప్రభుత్వ అధికారుల మద్దతు
## సాయిని నరేందర్ కు ఏదైనా జరిగితే ప్రభుత్వం, అధికారులదే బాధ్యత
## సామాజిక,ప్రజా సంఘాలు ఆయనకు అండగా నిలవాలి
## డిబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్




నమస్తే హైదరాబాద్ : :ఓబీసీ జాక్ చైర్మన్,సామాజిక కార్యకర్త,న్యాయవాది సాయిని నరేందర్ కు చెందిన హనుమకొండ మండలం వడ్డేపల్లి శివారు జవహర్ కాలనీలోని సర్వే నెంబర్ 27 లో ఉన్న ఇంటి స్థలాన్ని కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని ఆయనకు న్యాయం చేయాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్) జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ డిమాండ్ చేశారు. గురువారం హనుమకొండ అంబేద్కర్ జంక్షన్ ఏరియాలో ఆయన మాట్లాడుతూ సాయిని నరేందర్ మలిదశ తెలంగాణ ఉద్యమంతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా అనేక సామాజిక,బీసీ,మానవీయ ఉద్యమాలకు నాయకత్వం వహించిన నాయకుడని ఆయన భూమిని కబ్జా చేయడం సిగ్గుచేటని విమర్శించారు. తన భూమి కబ్జాకు గురౌతున్నదని గత మూడేళ్లుగా సాయిని నరేందర్ ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పటికి, హైకోర్టులో రిట్ దాఖలు చేసినప్పటికీ పట్టించుకోని అధికారులు ఆయన భూమికి రక్షణగా నిర్మించుకున్న ప్రహరీ గోడను అక్రమార్కులకు మద్దతుగా కూల్చడం ఎంత వరకు సమంజసమని ఆయన మండిపడ్డారు. సాయిని నరేందర్ కు భూమిలో రహదారి నిర్మించడం అక్రమమని ఆయనకు ఏదైనా జరిగితే ప్రభుత్వం,అధికారులే బాధ్యత వహించాలన్నారు. దళిత,బీసీ,సామాజిక,ప్రజాసంఘాల నాయకులు ఆయనకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కలకోటి మహేందర్ వివిధ ప్రజా సంఘాల నాయకులు మోరే ఐలయ్య, పోలేపాక మధుకర్,జన్ను కొమురయ్య పోలేపాక రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలి

### తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య



**నమస్తే హైదరాబాద్ :** :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాదిగలకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య డిమాండ్ చేశారు.గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణకు కాంగ్రెస్ హై కమాండ్ అనుమతి ఇచ్చిన నేపథ్యంలో రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన మాదిగ కులానికి మంత్రి వర్గ విస్తరణలో ప్రాధాన్యత కల్పించాలని కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ కు విజ్ఞప్తి చేశారు.గత పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్,పెద్దపల్లి,వరంగల్ నియోజకవర్గాలలో మాదిగ సామాజిక వర్గానికి ఒక్క సీటు కూడా కేటాయించకపోవడంతో పాటు ఇటీవల ఎమ్మెల్యే కోటా కింద జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో కూడా మాదిగలకు అవకాశం కల్పించ లేదనే విషయాన్ని గుర్తు చేస్తున్నామన్నారు. రాబోయే రాష్ట్ర మంత్రి వర్గంలో మాదిగ కులానికి రెండు మంత్రి పదవులు కేటాయించి సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.ఈ సమావేశంలో మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జన్ను రాములు,మాదిగ రాజకీయ పోరాట సమితి రాష్ట్ర పోలిటి బ్యూరో సభ్యుడు ఈరెల్లి శ్రీనివాస్ మాదిగ,ఎమ్మార్పిఎస్ రాష్ట్ర నాయకులు మరుపట్ల అంజయ్య,తెలంగాణ అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా కన్వీనర్ తాటికాయల వివేకానంద,జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్,నాయకులు మరుపట్ల అనిల్,తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో ఎంపీ రవిచంద్ర భేటీ



**నమస్తే హైదరాబాద్ :** దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన తెలంగాణలోని సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో బైపాస్ రోడ్డుకు సమీపాన ప్రతిపాదిత రైలుమార్గంలో భూములు కోల్పోతున్న రైతులకు సముచిత రీతిలో నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాల్సిందిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కోరారు. ఎంపీ రవిచంద్ర గురువారం మధ్యాహ్నం మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను పార్లమెంటులోని ఆయన ఛాంబర్ లో కలిశారు.శ్రీరాజరాజేశ్వర స్వామి కొలువైన వేములవాడ క్షేత్రం ప్రతినిత్యం వేలాదిమంది భక్తుల రాకపోకలతో దినదినాభివృద్ధి చెందుతుండడంతో పట్టణాభివృద్ధి సంస్థ కూడా ఏర్పాటైందని ఎంపీ రవిచంద్ర మంత్రి వైష్ణవ్ దృష్టికి తెచ్చారు.దైవ దర్శనం కోసం వచ్చే భక్తులు రోజురోజుకు పెరుగుతుండడం,పట్టణం విస్తరిస్తుండడం,మరింత అభివృద్ధి చెందుతున్నందున మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా కొత్తగా రైల్వే లైన్,స్టేషన్, బస్టాండుల నిర్మాణాలను ప్రతిపాదించడం జరిగిందన్నారు.ఇందుకుగానుఏటా మూడు పంటలు పండే విలువైన భూములను 10 ఏండ్ల కిందటే అధికారులు సేకరించారని రైల్వే మంత్రి వైష్ణవ్ కు ఎంపీ రవిచంద్ర వివరించారు.అయితే, ఇప్పటిదాకా అక్కడ ఎటువంటి పనులు మొదలు కాలేదని,పంటలు వేయలేక,విక్రయవిక్రయాలు లేక 300 రైతు కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతిని తీవ్ర ఇబ్బందులు పడుతుండడాన్ని ఎంపీ వద్దిరాజు మంత్రి వైష్ణవ్ దృష్టికి తెచ్చారు.భక్తుల వాహనాల పార్కింగ్ కోసం గుడికి సమీపాన ఉన్న చెరువు పక్క భూములను గతంలో ప్రభుత్వం సేకరించి ఎకరాకు 94లక్షల చొప్పున పరిహారంగా చెల్లిందని రైల్వే మంత్రికి సమర్పించిన వినతిపత్రంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడను సందర్శించిన సందర్భంలో భూములు కోల్పోయిన వారికి గతంలో కంటే మూడు రెట్లు పెంచి నష్టపరిహారం అందిస్తామన్న హామీ కార్యరూపం దాల్చకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఎంపీ వద్దిరాజు రైల్వే మంత్రి వైష్ణవ్ కు చెప్పారు.ఈ భూముల ప్రస్తుత మార్కెట్ ధర ఎకరాకు 3 కోట్లు ఉందని,ఆ విధంగా నష్ట పరిహారం అందించి న్యాయం చేయాల్సిందిగా బాధిత రైతుల పక్షాన ఎంపీ వద్దిరాజు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కోరారు.ఎంపీ రవిచంద్ర సమర్పించిన వినతిపత్రాన్ని మంత్రి వైష్ణవ్ సావధానంగా చదివి రైతులకు న్యాయం జరిగేలా తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# జర్నలిస్టులకు రాయితీ కల్పించి ఆదుకోండి

### ఎంపీ వద్దిరాజు రవిచంద్ర




**నమస్తే హైదరాబాద్ :** :రైల్వేలో జర్నలిస్టుల రాయితీ పథకాన్ని పునరుద్ధరించాల్సిందిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టులలో చాలా వరకు తక్కువ,మధ్య తరగతి ఆదాయ వర్గాలకు చెందిన వారేనని,తమ విధి నిర్వహణలో భాగంగా ప్రతినిత్యం రైళ్లలో ప్రయాణాలు చేస్తుంటారన్నారు.ఎంపీ వద్దిరాజు రాజ్యసభలో గురువారం మాట్లాడుతూ కోవిడ్ కారణంగా ఎత్తేసిన రాయితీ పథకాన్ని తిరిగి ప్రవేశపెడుతూ వారిపై ఆర్థిక భారం పడకుండా సాయం చేయాల్సిందిగా రైల్వే మంత్రిత్వ శాఖను కోరారు.రైలు ప్రయాణాల సందర్భంగా గతంలో మాదిరిగా 50% రాయితీని పునరుద్ధరించాల్సిందిగా పాత్రికేయులు,వారి సంఘాలు మూడేళ్లుగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తుండడాన్ని ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్థంభంగా సమాజానికి తమ విలువైన సేవలందిస్తున్న జర్నలిస్టులకు రైల్వే టిక్కెట్లలో 50% రాయితీ కల్పించడమనేది సమంజసం,సముచితమని ఎంపీ రవిచంద్ర చెప్పారు.

# సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడండి

### ఎంపీ రవిచంద్రకు విద్యార్థి సంఘాల విజ్ఞప్తి

**నమస్తే హైదరాబాద్ :** :హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్ సీయు) భూములు అన్యాక్రాంతం కాకుండా పార్లమెంట్‌లో ప్రస్తావించాల్సిందిగా అఖిల భారత ఓబీసీ విద్యార్థి సంఘం నాయకుడు రాకేష్ దత్త రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రకు విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి చెందిన విలువైన భూములను ప్రైవేట్ వారికి కట్టబెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని,అలా జరుగకుండా చూడాల్సిందిగా ఓబీసీ విద్యార్థి సంఘం యునివర్సిటీ ఇంచార్జ్ రాకేష్ దత్త ఢిల్లీలో గురువారం ఎంపీ రవిచంద్రను కలిసి వినతిపత్రం అందజేశారు.విద్యార్థులు,విశ్వవిద్యాలయ భవిష్యత్ అవసరాల కోసం ఉద్దేశించిన ఈ భూముల్ని కాపాడేందుకు తాము చేస్తున్న పోరాటానికి అండగా నిలబడుతూ పార్లమెంటులో ప్రస్తావించాల్సిందిగా రాకేష్ దత్త విజ్ఞప్తి చేశారు. ఎంపీ వద్దిరాజు వెంటనే స్పందిస్తూ ఈ అంశాన్ని పార్లమెంటులో లేవనెత్తడం ద్వారా సెంట్రల్ యూనివర్సిటీ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడేందుకు తన వంతు కృషి చేస్తానని హామీనిచ్చారు.



# వెంకన్న స్వామి హుండీ ఆదాయం లెక్కింపు

**నమస్తే హైదరాబాద్ :** :మల్కాజిగిరి ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారికి భక్తులు హుండీలో సమర్పించిన కానుకలను గురువారం దేవాదాయ పర్యవేక్షణ అధికారి వెంకన్న సమక్షంలో లెక్కించగా 2,42,230( రెండు లక్షల నలభై రెండువేల రెండు వందల ముప్పై రూపాయలు మాత్రమే) 43రోజుల ఆదాయం వచ్చినట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎ.బి రవీంద్ర రెడ్డి తెలిపారు.హుండీ లెక్కింపులో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ.బి రవీంద్ర రెడ్డి,ప్రధాన అర్చకులు ముడుంబై వెంకటరమణా చార్యులు,అర్చకులు తులసి వెంకట రమణా చార్యులు,కొండపాక వేణుగోపాలా చార్యులు,క్లర్క్ సంద్రా సుధాకర్,ఆలయ మాజీ ధర్మకర్తలు గణేష్(కన్న) రవీందర్,దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సానాధి శంకర్,హేమంత్ కుమార్,వి.రవీంద్ర రెడ్డి, పద్మావతి గౌడ్,అనిత యాదవ్,మల్కాజ్ గిరి పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ శ్రీనివాస్,సత్యనారాయణ భక్తులు సురేష్ కుమార్ సింగ్,సూర్యకుమారి,రాధ,మల్లాది రామకృష్ణ,టి మధుసూదన్ రావు,కెవిఎస్ ప్రసాద్,గిరిధర్ రావ్, కామేశ్వర్ గౌడ్,వరలక్ష్మి గుప్తా, సుధా దేశాయి, తదితర భక్తులు పాల్గొన్నారు.



# వికోట మండలం వైస్సార్సీపీ పార్టీ మండల కన్వీనర్ గా ఎంపీపీ కే యువరాజ్





**నమస్తే హైదరాబాద్ :** వికోట మండలంలో ఎంపీపీ గా కొనసాగుతున్న కే యువరాజ్ కు పార్టీ అధిష్టానం వికోట మండల వైస్సార్సీపీ కన్వీనర్ గా బాధ్యతలు అప్పగించడం తో వైస్సార్సీపీ పార్టీ సర్పంచులు,ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శాలువా కప్పి పూలమాల వేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన కన్వీనర్ కే యువరాజ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి,మాజీ మంత్రి పెద్దారెడ్డి రామచంద్రారెడ్డి,పలమనేరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు ఎన్ వెంకటేష్ గౌడ,వికోట మండలం లోని నాయకులకు,కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు.మండలంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచాలి

విద్యార్థులలో సృజ నాత్మకతను పెంచే కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ సిక్తా పట్నా యక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేయబడ్డ ప్రభుత్వ ప్రాథమిక పా ఠశాలల నైపుణ్య ప్రదర్శన వేదిక విద్యా కదంబం కార్యక్రమాన్ని ఏ ర్పాటు చేయగా కలెక్టర్ హాజర య్యారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో మౌలిక భాషా గణిత సామర్థ్యాల సాధన కార్య క్రమాలకు అనుగుణంగా ఏర్పాటు చేసిన వివిధ కృత్యా ల్లో పాలు పంచుకోవాలన్నారు. వారిని పలు రకాలుగా ప్రశ్నిస్తూ విద్యార్థుల ద్వారా సమాధానాలు రాబట్టి అభి నందించారు. ఇదే స్ఫూర్తితో రానున్న విద్యా సంవత్సరం మరింత మెరుగ్గా పని చేయాలన్నారు. విద్యాశాఖ పట్ల ప్రత్యేక దృష్టి ఉన్న కారణంగానే మన జిల్లాలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బోధన సాగుతుందన్నారు. ఇది ఒక నిరంతరం ప్రక్రియ అని ఈ కార్యక్రమం మ రింత సమర్థవంతంగా నిర్వహించడానికి పూర్తి సహా య సహకారాలు జిల్లా ద్వారా అందుతాయన్నారు. పిల్లల నైపుణ్యాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న వివిధ పాఠశాలల ఉపా ధ్యాయులను హెచ్‌ఎంఎలను, సహకరిస్తున్న అలోకిత్ ఫౌండేషన్ సభ్యులైన సాయిప్రమోద్ యదునందన్ తదితరులను ఆమె అభినందించారు. అంతకు ముందు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కా ర్యక్రమాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి కలెక్టర్ వీక్షించారు. సీఎం జిల్లా కలె క్టర్‌గా వ్యవహరిస్తూ ఇద్దరు విద్యార్థులు చేసిన ప్రదర్శన చాలా బాగుందని కలెక్టర్ ప్రత్యేకంగా అభినం దించారు. జిల్లా విద్యాధికారి గోవిందరాజులు, ఏఎంవో విద్యా సాగర్, ఎంఈవోలు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయు లు, ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలోనే ఇష్టంగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

## కాకతీయ పాఠశాల ప్రిన్సిపాల్ గొడిశాల శ్రీనివాస్



నమస్తే హైదరాబాద్ : :విద్యార్థి దశలోనే ఇష్టంగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కాకతీయ పాఠశాల ప్రిన్సిపాల్ గొడిశాల శ్రీనివాస్ సూచించారు.వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని కాకతీయ పాఠశాలలో చదివిన సుంకరి హరీష్ ఇటీవల టిఎస్పిఎస్సి ప్రకటించిన ఫలితాలలో టీపీబిఓ టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సియర్ గా నియామకం అయినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ గొడిశాల శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సన్మాన సమావేశంలో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యార్థి దశలోనే ఇష్టంగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి విద్యకు మాత్రమే సాధ్యమని తెలిపారు.తమ పాఠశాల విద్యార్థిగా ఉన్నత స్థానానికి చేరుకోవటం తమకు చాలా గర్వకారణమన్నారు.తమ పాఠశాలలో నాలుగవ తరగతి వరకు చదివి తెలంగాణ రాష్ట్ర గురుకుల ప్రవేశ పరీక్ష ద్వారా నాగార్జున సాగర్ లో సీటు సాధించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ ఈ విధంగా ఎదగటానికి కాకతీయ పాఠశాల,ఉపాధ్యాయుల ప్రోత్సాహమే తన ఎదుగుదలకు కారణమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అతనికి శాలువాతో ఘనంగా సన్మానం చేసి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# టీజీ క్యాబ్ 24 వ సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న మార్నేని రవీందర్ రావు

నమస్తే హైదరాబాద్ : :తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో గురువారం నిర్వహించిన 24 వ సర్వ సభ్య సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్థిక లావాదేవీలపై,టర్నోవర్స్,జిల్లాలోని డిసిసిబి బ్యాంకుల పని తీరు మరియు పురోగతి పై, ఐటి రంగం,నెట్ వర్క్ పై,డిపాజిట్స్ ఎడ్యుకేషనల్ అవర్నెస్,ఆర్బీఐ,నాబార్డ్ సర్కులర్ల అమలుపై, వ్యవసాయ రుణాలు,రైతు రుణ మాఫీపై సమీక్ష నిర్వహించారు.అనంతరం టీజీ క్యాబ్ మేనేజింగ్ డైరక్టర్ గా నూతనంగా నియమితులైన ఎడ్ల కృష్ణ రావు (వైకే రావు) ను రవీందర్ రావు బోర్డు డైరక్టర్లతో కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం గత కొన్నిరోజులుగా టీజీ క్యాబ్ మేనేజింగ్ డైరెక్టర్ గా సేవలదంచిన గోపిని బోర్డు డైరెక్టర్లతో,బ్యాంక్ అధికారులతో కలిసి చైర్మన్ శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో డైరక్టర్లు,వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య,కుంభం శ్రీనివాస్ రెడ్డి,చిట్టి దేవేందర్ రెడ్డి, అడ్డి బోజా రెడ్డి,మామిల్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, దొండపాటి వేంకటేశ్వర రావు,కుంట రమేష్ రెడ్డి, ప్రొఫెషనల్ డైరక్టర్లు శ్రీనివాసులు, మెహనయ్య, నాబార్డ్ సిజిఎం ఉదయ్ భాస్కర్,టెస్కాబ్ సీజిఎం జ్యోతి,జీఎంలు సురేఖ,సుజాత,లత,బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.








# ఈద్గాలలో ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలి

## డివిజన్ పరిధిలోని పలు ఈద్గాలను పరిశీలించిన కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్

నమస్తే హైదరాబాద్ : :ఈద్గాలలో ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ అధికారులను ఆదేశించారు.గురువారం వరంగల్ మహానగర పాలక సంస్థ 16వ డివిజన్ పరిధిలోని కీర్తినగర్,జాన్ పాక లలోని ఈద్గాలలో రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులు పాల్గొనే ఈద్గాలలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను స్థానిక కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొనే ప్రార్ధనలలో ఇబ్బంది కలగకుండా ఈద్గాలను శుభ్రం చేసి ఎత్తు పల్లాలు వున్న దగ్గర కంకర చూర పోసి టెంట్ లు,ఈద్గాలలో రంగులు వేసే పనులు తొందరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కి సూచించారు.



# తెలంగాణ ఎమ్మెల్యే వ్యాఖ్యలపై సీఎం చంద్రబాబు రియాక్షన్ ఇదే..





ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్‌లో సీఎం చంద్రబాబు అధ్యక్షతన రెండు రోజులపాటు నిర్వహించిన కలెక్టర్ల సదస్సు గతానికి భిన్నంగా జరిగింది. సుదీర్ఘ ప్రజంటేషన్లు, పేజీలకు పేజీల పీపీటీలకు చంద్రబాబు ఫుల్‌స్టాప్ పెట్టారు. కేవలం 9 నెలలుగా ఆయా శాఖల్లో తీసుకున్న చర్యలు, ముందున్న సవాళ్లు, చేరుకోవాల్సిన లక్ష్యాలపైనే ఫోకస్ చేశారు. ప్రభుత్వ సేవల్లో నాణ్యత, సమస్యల పరిష్కారంపై కలెక్టర్ల సదస్సులో లోతైన చర్చ జరిగింది. తొలి రోజు కలెక్టర్ల నుంచి వివిధ అంశాలపై క్షేత్రస్థాయి ఫీడ్ బ్యాక్ తీసుకున్న సీఎం చంద్రబాబు.. రెండో రోజు పూర్తిగా కలెక్టర్ల ప్రజంటేషన్‌కే సమయం ఇచ్చారు. దాంతో.. 26 జిల్లాల్లోని పరిస్థితులు, సమస్యలు, నిర్ణయాలు, ఫలితాలను సీఎం చంద్రబాబుకు వివరించారు. ఈ సందర్భంగా.. సీఎం చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏపీ ప్రయోజనాల కోసం ఎంత దూరమైనా వెళ్తానని స్పష్టం చేశారు. దానికి అందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇక.. ఏపీ ఆర్థిక పరిస్థితులపైనా ఇంట్రస్టింగ్ కామెంట్స్ చేశారు సీఎం చంద్రబాబు. ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా పోరాటం చేస్తున్నామని తెలిపారు. సూపర్-6 కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు.కూనంనేని వ్యాఖ్యలపై చంద్రబాబు స్పందన అయితే.. తెలంగాణ అసెంబ్లీలో సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన వ్యాఖ్యలపై కలెక్టర్ల సదస్సులో ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు.. మంగళవారం అసెంబ్లీలో మాట్లాడారు కూనంనేని సాంబశివరావు. పద్దులపై చర్చ సందర్భంగా చంద్రబాబు ప్రస్తావన తెచ్చారు సీపీఐ ఎమ్మెల్యే%ొ% చంద్రబాబు ఉమ్మడి ఏపీ సీఎంగా ఉన్నప్పుడు.. ఏ ఇజం లేదు, ఇక టూరిజమే ప్రధానం అనేవారని.. ఏ ఇజం లేదంటే అప్పుడు తమకు కోపం వచ్చేది.. కానీ, నిజంగా ఖర్చులేని ఇజం ఏదైనా ఉందంటే అది టూరిజమే అంటూ కూనంనేని పేర్కొన్నారు. చంద్రబాబు నాడు చెప్పిన మాటే నిజమంటూ అభిప్రాయపడ్డారు..

# మానవ వ్యర్థాలపై అవగాహన కల్పించాలి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 27 మాన్యువల్‌గా మానవ వ్యర్థాలపై ప్రజల కు అవగాహన కల్పించాలని కలెక్టర్ విజయేందిర బోయి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన మాన్యువల్ స్కావెంజింగ్ (మానవ వ్యర్థాలు)పై సర్వే చేసేందుకు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సూచనలు పాటిస్తూ పారదర్శ కంగా, గోప్యతకు తావు లేకుండా సర్వే నిర్వహించి రిపో ర్టు తయారు చేయాలన్నారు. అలాగే మాన్యువల్‌గా మానవ వ్యర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు కేంద్ర ప్రభు త్వం నమస్తే స్కీం, నమస్తే పోర్టల్‌ను ఏర్పాటు చేసిందని తెలిపారు. దేశం మొత్తం మాన్యువల్ స్కావెంజింగ్ (మానవ వ్యర్థాలు) ఇంకా ఎక్కడైన జరుగుతుందా అని తెలుసుకునేందుకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి లో సర్వే కమిటీల ఏర్పాటు కు ఆదేశాలు జారీ చేసిన ట్లు తెలిపారు. కలెక్టర్ చైర్ పర్సన్‌గా, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కార్యదర్శి గా, ముఖ్య ప్రణాళిక అధికా రి, మునిసిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారి, రైల్వేస్టేషన్ మాస్టర్లు సభ్య లుగా, సీఐటీయూ స్టేట్ లీడ ర్ కమ్యూనిటీ ప్రతినిధిగా ఉంటారని తెలిపారు. మాన్యు వల్ స్కావెంజింగ్ ఉందా తెలుసుకునేందుకు పంచాయతీ అధికారి, మునిసిపల్ కమిషనర్లు సర్వే నిర్వహించి నమ స్తే స్కీం, నమస్తే పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచిం చారు. సర్వే చేసేందుకు ఎన్యూమరేటర్స్‌ను ఎంచుకొని వారికి సర్వేపైన అలాగే ఎం ఎస్ యాప్‌పై శిక్షణ కార్యక్ర మాన్ని నిర్వహించాలని సూచించారు. సర్వేను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. స్థానిక సంస్థల అ దనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, కమిటీ సభ్యులు హాజరయ్యారు.

# శ్రీశైలంలో వైభవంగా ఉగాది మహోత్సవాలు..

నంద్యాల జిల్లా శ్రీశైలంలో ఉగాది మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి నేటి నుండి 31 వ తేదీ వరకు 5 రోజులపాటు జరిగే ఉగాది మహోత్సవాలకు శాస్త్రోక్తంగా శ్రీస్వామివారి యాగశాల ప్రవేశం చేసి ఆలయ అర్చకులు, వేదపండితులు, ఆలయ ఈవో శ్రీనివాసరావు దంపతులు ఘనంగా ప్రారంభించారు ముందుగా అర్చకులు,వేదపండితులు యాగశాలలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతిపూజ,శివసంకల్పం,చండీశ్వరపూజ,కంకణాధారణ,అఖండ దీపారాధన,వాస్తు పూజ,వాస్తు హెూమం వివిధ విశేష పూజలు నిర్వహించి ఉగాది మహోత్సవాకు వైభవంగా శ్రీకారం చుట్టారు.అయితే కన్నడ భక్తుల సౌకర్యార్థం గత 10 నుండి నిన్నటి వరకు 4 విడతలుగా శ్రీస్వామివారి స్పర్శ దర్శనానికి అవకాశం కలిపించిన ఆలయ ఈవో శ్రీనివాసరావు ఈరోజు ఉగాది మహోత్సవాలు ప్రారంభం కావడంతో, నేటి నుండి ప్రతి ఒక్క భక్తునికి సౌకర్యవంతమైన దర్శన కల్పన కోసం, అలానే భక్తులు త్వరితగతిన దర్శనం చేసుకునేందుకు శ్రీస్వామివారి అలంకార దర్శనానికి మాత్రమే అవకాశం కల్పిస్తున్నట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. అలాగే ఎండల తీవ్రత అధికంగా ఉ ండడంతో ఇప్పటికే కన్నడ భక్తులకు క్షేత్రంలో పలుచోట్ల చలువ పందిళ్లు శ్యామియనాలు, నీటికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో శ్రీనివాసరావు తెలిపారు నేటి నుంచి మొదలైన ఉగాది మహోత్సవాలలో సాయంత్రం 5 :30 గంటలకు అంకురార్పణ,అగ్నిప్రతిష్టాపన పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారు మహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. శ్రీస్వామి అమ్మవారు బృంగివహంపై ఆశీనులై ప్రత్యేక పూజలందుకొని క్షేత్రపురవీధుల్లో గ్రామోత్సవంగా భక్తులకు దర్శనమిస్తూ బృంగివహంపై విహరించనున్నారు.

## సినిమా



# రమాప్రభకు రాజేంద్ర ప్రసాద్ ఏమవుతాడో తెలుసా?

సీనియర్ నటీమణి రమా ప్రభ గురించి తెలుగు ఆడియెన్స కు పరిచయం అక్కర్లేదు. కెరీర్ ప్రారంభంలో హీరోయిన్ గానూ నటించిన ఈ అందాల తార ఆ తర్వాత లేడీ కమెడియన్ గా తెలుగు ఆడియెన్స్ ను కడుపుబ్బా నవ్వించారు. ఎన్టీఆర్, ఏఎన్నార్ వంటి దిగ్గజ నటీనటులతో కలిసి నటించిన ఘనత రమా ప్రభ సొంతం. ఇక శరత్ బాబుతో పెళ్ళి, విడాకులు రమా ప్రభ జీవితాన్ని మరో మలుపు తిప్పాయి. ఆ మధ్యన ఈ సీనియర్ నటి ఆరోగ్యం, ఆర్థిక పరిస్థితులపై పలు రకాల పుకార్లు తెర మీదకు వచ్చాయి. అయితే అవన్నీ అబద్ధాలేనని తాను సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నానని ఆమె చెప్పుకొచ్చారు. ప్రస్తుతం సినిమా ఇండస్ట్రీకి దూరంగా తన సోదరుడి కుటుంబంతో కలిసి ఉంటోందీ సీనియర్ నటి.ఇక రాజేంద్ర ప్రసాద్ హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా, కామెడీ హీరోగా ఎన్నో సినిమాల్లో నటించాడు. ఇప్పటికీ సపోర్టింగ్ రోల్స్ తో ఆడియెన్స్ ను మెప్పిస్తున్నాడు. ఈ మధ్యన వివాదాస్పద వ్యాఖ్యలతోనూ వార్తల్లో నిలుస్తున్నాడు నట కిరిటీ. ఈ క్రమంలో రాజేంద్ర ప్రసాద్, రమా ప్రభల మధ్య ఉన్న బంధుత్వం గురించి చాలా మందికి తెలియదు. రమా ప్రభకు వరుసకు అల్లుడు అవుతాడు రాజేంద్ర ప్రసాద్. అసలు పిల్లలే లేని రమా ప్రభాకు రాజేంద్ర ప్రసాద్ అల్లుడు ఎలా అయ్యాడని అనుకోవచ్చు. రమా ప్రభ తన చెల్లెలి కూతురిని దత్తత తీసుకుంది. తనే పెంచి పెద్దది చేసింది. ఆ తర్వాత తనే దగ్గరుండి రాజేంద్ర ప్రసాద్ తో తన కూతురి పెళ్లి కూడా చేసింది. అలా రమా ప్రభకు రాజేంద్ర ప్రసాద్ అల్లుడయ్యాడు. దగ్గరి బంధుత్వం ఉండబట్టే తరచూ హైదరాబాద్ లోని రాజేంద్ర ప్రసాద్ ఇంటికి వస్తుంటుంది రమా ప్రభ.ఇక రాజేంద్ర ప్రసాద్ కూడా అప్పుడప్పుడు రమా ప్రభ ఇంటికి వెళుతుంటాడు. అందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు కూడా రమాప్రభ అఫీషియల్ యూట్యూబ్ ఛానెల్ లో చూడవచ్చు.రమా ప్రభ ప్రయాణం..'రమా ప్రభ ప్రయాణం' పేరుతో తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ విషయాలను తన యూట్యూబ్ ఛానెల్ లో వీడియోలను అప్ లోడ్ చేస్తోంది రమా ప్రభ. వీటికి అభిమానుల నుంచి మంచి స్పందన వస్తుంటుంది.



# పెరుగన్నం లేకుండా భోజనం చేస్తున్నారా..?

పెరుగన్నం అంటే చాలా మంది ఇష్టపడుతారు కానీ కొంత మంది దాన్ని పూర్తిగా మానేస్తారు. దక్షిణ భారతీయ భోజన విధానంలో పెరుగన్నం ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. భోజనం చివరిలో పెరుగన్నం తినడం అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. కొంతమంది పెరుగన్నం లేకుండా భోజనం చేస్తే ఎలాంటి సమస్యలు వస్తాయో.. ఎందుకు పెరుగన్నం తప్పక తినాలో ఇప్పుడు తెలుసుకుందాం.పెరుగులో మంచి బ్యాక్టీరియా ప్రోబయోటిక్స్ ఉంటాయి.. ఇవి జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. మసాలా పదార్థాలు అధికంగా ఉండే భోజనం తీసుకున్నప్పుడు.. పెరుగన్నం తింటే కడుపుకు చల్లదనం కలుగుతుంది. ఆయుర్వేదం ప్రకారం పెరుగన్నం శరీరంలోని వాత, పిత్త, కఫ దోషాలను సమతుల్యం చేస్తుంది. ఒక పరిశోధన ప్రకారం.. రోజూ పెరుగన్నం తినే వారిలో జీర్ణ సమస్యలు 30 శాతం తక్కువగా ఉంటాయని తేలింది.పెరుగన్నం తినకపోయినా వెంటనే ఏ సమస్యా ఉండకపోవచ్చు, కానీ దీర్ఘకాలంలో జీర్ణవ్యవస్థ బలహీనపడే ప్రమాదం ఉంది. ముఖ్యంగా మసాలా ఎక్కువగా ఉండే ఆహారం తిన్న తర్వాత పెరుగన్నం తీసుకోకపోతే అసిడిటీ, కడుపు మంట, గ్యాస్ వంటి సమస్యలు తలెత్తవచ్చు. పైగా పెరుగులోని మంచి బ్యాక్టీరియా రోగనిరోధక శక్తిని పెంచేలా సహాయపడుతుంది. దీన్ని తినడం పూర్తిగా మానేస్తే శరీర రోగాలను తట్టుకునే శక్తి తగ్గిపోతుంది.ఆరోగ్య నిపుణుల సూచన ప్రకారం.. రోజుకు 100-150 గ్రాముల పెరుగు తీసుకోవడం మంచిదని చెబుతున్నారు. భోజనం చివర్లో పెరుగన్నం తినడం ఆరోగ్యానికి మంచిది. అయితే ఎక్కువ మోతాదులో చల్లని పెరుగు తీసుకుంటే కొంతమందిలో జలుబు, గొంతు ఇన్‌ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంది. లాక్టోస్ అసహ్యత (%ఋఝషీశంవ ×త్శీశ్రీవతీఋఅఎవ%) ఉన్నవారు అయితే రోజుకు 50-75 గ్రాముల కంటే ఎక్కువ తీసుకోకూడదని నిపుణులు సూచిస్తున్నారు.



ఆరోగ్య ప్రయోజనాలు

జీర్ణక్రియను మెరుగుపరిచే గుణం పెరుగులో ఉంటుంది.

శరీర ఉష్ణోగ్రతను సమతుల్యం చేస్తుంది.

శరీరానికి అవసరమైన కాల్షియం, ప్రోటీన్ లాంటి పోషకాలను అందిస్తుంది.

గుండె ఆరోగ్యానికి సహాయపడుతుంది, బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

2025లో నిర్వహించిన పరిశోధన ప్రకారం.. పెరుగన్నం తినే వారిలో రక్తపోటు సమస్యలు 20 శాతం తక్కువగా ఉన్నాయని తేలింది.

అధికంగా పెరుగన్నం తినడం వల్ల కొంతమందిలో కడుపు ఉబ్బరం వంటి సమస్యలు రావచ్చు. అలాగే నిల్వ ఉంచిన పెరుగు ఎక్కువగా తీసుకుంటే ఆమ్లతత్వం పెరిగే అవకాశం ఉంది. పెరుగును కొంతమంది మాంసాహారంతో కలిపి తింటారు కానీ ఇది జీర్ణక్రియపై ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తుంది. పెరుగన్నం మన సంప్రదాయంలో ఒక భాగం మాత్రమే కాదు ఆరోగ్యానికి మేలు చేసే ఆహార పదార్థం కూడా.. సరైన మోతాదులో సరైన సమయంలో పెరుగన్నాన్ని తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి.

# పసిడి ప్రియులకు అలర్ట్.. మళ్లీ పెరిగిన బంగారం, వెండి ధరలు..



మార్కెట్‌లో పసిడి, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది.. అయితే.. గత కొంతకాలం నుంచి బంగారం, వెండి ధరలు పరుగులు పెడుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా వీటి ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి.. వాస్తవానికి, అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. గోల్డ్, సిల్వర్ ధరల్లో ఎప్పటికప్పుడు మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి.. ఒక్కోసారి ధరలు పెరిగితే.. మరికొన్నిసార్లు తగ్గుతూ వస్తుంటాయి.. తాజాగా.. బంగారం, వెండి ధరలు స్వల్పంగా పెరిగాయి.. 27 మార్చి 2025 గురువారం ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 81,960, 24 క్యారెట్ల పది గ్రాముల గోల్డ్ ధర రూ. 89,410 గా ఉంది. వెండి కిలో ధర రూ. 1,02,100 లుగా ఉంది. దేశీయంగా 22 క్యారెట్ల బంగారం 10గ్రాములపై రూ. 120, 24క్యారెట్లపై రూ. 210, వెండి కిలోపై రూ. 1200 మేర ధర పెరిగింది. అయితే.. ప్రాంతాల ప్రకారం.. బంగారం, వెండి ధరల్లో వ్యత్యాసం ఉంటుంది.

# మరోసారి పాకిస్తాన్ ఫీల్డింగ్ గుర్తు చేసిన లక్నో టీం..



రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ (%వా=ఎ%) వర్సెస్ లక్నో సూపర్ జెయింట్స్ (%ూూ+%)తో తలపడుతున్నాయి. పర్యాటక జట్టు టాస్ గెలిచి ముందుగా ఫీల్డింగ్ ఎంచుకుంది. ముందుగా ఫీల్డింగ్ చేస్తోన్న రిషబ్ పంత్ నేతృత్వంలోని జట్టు ప్రారంభంలోనే రెండు వికెట్లు తీసి సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను ఒత్తిడిలోకి నెట్టేసింది.ఎస్ఆర్‌హెచ్ జట్టును ఆశ్చర్యపరిచిన కుడిచేతి వాటం సీమర్ శార్దూల్ ఠాకూర్ వరుసగా రెండు వికెట్లు పడగొట్టాడు. అయితే, పాట్ కమ్మిన్స్ నేతృత్వంలోని జట్టు ట్రావిస్ హెడ్, నితీష్ రెడ్డిల కీలక ఇన్నింగ్స్‌తో కోలుకుంది.ఉప్పల్‌లో పాక్ ఫీల్డింగ్‌ను గుర్తు చేసిన లక్నో..ఇద్దరు స్టార్ బ్యాటర్లు వికెట్ పడినా హైదరాబాద్ జట్టు ఏమాత్రం కంగారు పడలేదు. ఈ క్రమంలో లక్నో ఫీల్డర్లు కూడా పరిస్థితిని అదుపుచేయలేక చేతులెత్తేశారు. ఎందుకంటే, రవి బిష్ణోయ్ ఓవర్లో రెండు క్యాచ్‌లు జారివిడిచారు.నికోలస్ పూరన్ ఓ క్యాచ్ మిస్ చేయగా, ఆ తరువాత రవి బిష్ణోయ్ కూడా తన ఓవర్‌లో హెడ్‌కు లైఫ్‌లైన్‌ను అందించాడు. ఇంకా, దిగ్వేష్ సింగ్ రథి ఓవర్ కూడా వినోదంతో నిండిపోయింది. ఎందుకంటే, అనేక తప్పిదాల తర్వాత ఫీల్డ్‌లో నవ్వులు పూయించారు.ముఖ్యంగా, 7వ ఓవర్ మొదటి బంతికి నితీష్ రెడ్డి సింగిల్ కోసం దాన్ని ఫ్లిక్ చేశాడు. కానీ, ఫీల్డర్ దానిని మిస్ ఫీల్డ్ చేశాడు. దాని ఫలితంగా అదనపు పరుగు వచ్చింది. ఇది అంతటితో ఆగలేదు. ఎందుకంటే వేవార్డ్ త్రో అందుకోవడంలో మరో ఫీల్డర్ విఫలమవడం వల్ల మరొక అదనపు పరుగు వచ్చింది.అప్పుడు కెమెరా పంత్ పై దృష్టి పెట్టింది. అతను స్టంప్స్ వెనుక నిస్సహాయంగా కనిపించాడు. ఆ సంఘటన చూస్తే.. పాక్ ఫీల్డింగ్ గుర్తుకు రావడం ఖామం. జట్లు:సన్‌రైజర్స్ హైదరాబాద్ (ప్లేయింగ్ %శ×%): అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, ఇషాన్ కిషన్, నితీష్ కుమార్ రెడ్డి, హెన్రిచ్ క్లాసెన్(%ష%), అనికేత్ వర్మ, అభినవ్ మనోహర్, పాట్ కమిన్స్(%ఛ%), సిమర్జీత్ సింగ్, హర్షల్ పటేల్, మహమ్మద్ షమీ.లక్నో సూపర్ జెయింట్స్ (ప్లేయింగ్ %శ×%): ఐడెన్ మార్క్రామ్, నికోలస్ పూరన్, రిషబ్ పంత్(%ష/ఛ%), అబ్దుల్ సమద్, డేవిడ్ మిల్లర్, ఆయుష్ బడోని, శార్దూల్ ఠాకూర్, రవి బిష్ణోయ్, అవేష్ ఖాన్, దిగ్వేష్ రాఠీ, ప్రిన్స్ యాదవ్.

రెండు జట్లకు ఇంపాక్ట్ ప్లేయర్స్..లక్నో సూపర్ జెయింట్స్ ఇంపాక్ట్ ప్లేయర్స్: షాబాజ్, మణిమారన్ సిద్ధార్థ్, మిచెల్ మార్ష్, హిమ్మత్ సింగ్, ఆకాష్ మహరాజ్ సింగ్. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇంపాక్ట్ ప్లేయర్స్: సచిన్ బేబీ, జయదేవ్ ఉనద్కత్, జీషన్ అన్సారీ, ఆడమ్ జంపా, వియాన్ ముల్డర్.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..